# విద్యతో పాటు వికాసం కోసం..

## తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో చిత్రకళా పోటీలు

- పలువురు విద్యార్థులకు బహుమతులు
- కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- దాతలు, పెద్దల చేతుల మీదుగా బహుమతి ప్రదానం
- విద్యార్థులకి ఉపయోగం ప్రధానోపాధ్యాయులు..: బి.శంకర్



**కొత్తగూడెం, ఆగష్టు12(కెరటం ప్రతినిధి)**

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు నిర్వహించిన చిత్రకళా పోటీలు, బహుమతి ప్రధానోత్సవం తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఉత్సాహకరమైన వాతావరణానికి వేదికైంది. కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో చిన్నారులకు చిత్రకళ పోటీలు, బహుమతి ప్రధానోత్సవం జరిగింది. చిన్నారుల్లోనే కళాతృష్ణ, నైపుణ్యత, ఆసక్తి వెలికి తీసే ఉద్దేశంతో కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు చిత్రకళ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు సమస్త నిర్వాహకులు కల్పన చౌదరి....., గ్రామ పెద్దలు తాండ్ర ప్రభాకర్ గారు ఫౌండేషన్ సభ్యులు రూప్ల నాయక్ .. చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది.

**వినూత్న కార్యక్రమానికి విశేష స్పందన..**

విద్యతోపాటు వికాసానికి అవకాశం ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థులను సృజనాత్మకత వెలికి తీయబడుతుందని భావించిన కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పన చౌదరి తిమ్మంపేట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యార్థులకు చిత్రకళా పోటీలు నిర్వహించి ఆసక్తి చూపిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధాన నిర్వహించారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత నైపుణ్యత వెలుగులోకి వస్తాయని కొల్లి ఫౌండేషన్ నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

**స్ఫూర్తి దాయకం ప్రధానోపాధ్యాయులు: బి శంకర్**

విద్యార్థుల్లోని నైపుణ్యతను వెలికి తీయాలనే సదుద్దేశంతో ఒక స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం ఎంతో స్ఫూర్తిదాయమని, తిమ్మంపేట లాంటి ఏజెన్సీ ఏరియా పాఠశాలలో కార్యక్రమాన్ని చేపట్టడం నలుగురికి స్ఫూర్తిదాయకమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిశంకర అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లోని సృజనాత్మకత నైపుణ్యత వెలుగులోకి వస్తాయని తద్వారా వారి భవిష్యత్తు బంగారు బాట అయ్యే అవకాశం ఉందని ఆయన మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా రంగనాథన్ జయంతి

**కొత్తగూడెం, ఆగష్టు12(కెరటం ప్రతినిధి)**

జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం గ్రంథాలయా పితామహుడు ఎస్ .ఆర్. రంగనాథన్ గారి 132వ జయంతి సందర్భంగా గ్రంథాలయాల అభివృద్ధికి కోసం ఆయన చేసిన సేవలు మరియు బిందు వర్గీకరణ సిద్ధాంతము గురించి విద్యార్థినీ విద్యార్థులకు పాఠకులకు గ్రంథపాలకురాలు జి.మణిమృదుల వివరించారు. గ్రంథాలయాలు ప్రస్తుత కాలంలో నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈ గ్రంథాలయాల ద్వారా ఎంతో మంది ఉన్నత స్థానాలకు చేల జరుగుతుంది. ఉన్నత ఉద్యోగాలను సంపాదించగలుగుతున్నారు. అందుకు మన గ్రంథాలయము ప్రధాన పాత్ర వహిస్తుంది అని కొత్తగూడెం గ్రంథాలయం ద్వారా ఎంతో మంది నిరుద్యోగులు వివిధ శాఖలలో ఉద్యోగాలు పొందడం అదృష్టంగా భావిస్తున్నాం సెలవు దినాల్లో సైతం గ్రంథాలయాలను తెరచి ఉంచి పలు విధాలుగా నిరుద్యోగులకు సహాయపడుతున్నామని గ్రంథపాలకురాలు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది గ్రంథపాలకురాలు జి మణి మృదుల, నాగన్న విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## టూరిజం అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రులు

**పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

**కొత్తగూడెం, ఆగష్టు12(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గంలో టూరిజం శాఖ అభివృద్ధి పనులను పరిశీలించ డానికి వచ్చిన డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు, మట్టా రాగమయి, జారే ఆదినారాయణ, టూరిజం కార్పొరేషన్ పటేల్ చైర్మన్ రమేష్ రెడ్డి, గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరావు, మాజీ ఎమ్మెల్సీలు పొట్ల నాగేశ్వరావు, బాలసాని లక్ష్మి నారాయణ, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా లతో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్టును సందర్శించి బోటులో షికారు చేశారు. అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్‌లోని టూరిజం హెూటల్ పనులను పరిశీలించారు.




## ప్రజాసేవకు మారుపేరు ‘వట్టికొండ సురేష్ బాబు’

**సంతాపసభలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం/చుంచుపల్లి :

కమ్యూనిస్టు భావాలను పుణికిపుచ్చుకున్న వట్టికొండ సురేష్ బాబు తన తుదిశ్వాస వరకు ప్రజా సేవకు అంకితమయ్యారని, అయన ప్రజా సేవకు మారుపేరని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సీనియర్ న్యాయవాది, పట్టణ ప్రముఖులు వట్టికొండ సురేష్ బాబు సంతాప సభ చుంచుపల్లి మండలంలోని కమ్మవారి సంత్రంలో సోమవారం జరిగింది. సంతాపసభలో కూనంనేని మాట్లాడుతూ న్యవాద వృత్తిని ఎంచుకొని అన్యాయానికి గురవుతున్న పేదలపక్షం వహించి వారికి న్యాయం జరిగేవరకు పోరాడారని అన్నారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా, కొత్తగూడెం క్లబ్బు కార్యదర్శిగా, కమ్మ సేవాసమితి అధ్యక్షులుగా విశేష సేవలు అందించారని, నేటితరం న్యాయవాదులకు ఆదర్శమని, అయన అడుగుజాడల్లో ప్రజా సేవకు అంకితం కావాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, రమేష్ బాబు, తుళ్లూరు బ్రహ్మయ్య, రామనాథం, కోనేరు పూర్ణ, బిక్కసాని నాగేశ్వర్‌రావు, మాధవరావు, వర్ధన్‌రావు, ప్రసాద్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.